# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

మంగళవారం
03.02.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


# మీరెలా జాతిపిత?

మీరు ఏ ఆదర్శాల కోసం నిలిచారు?

నేరాలపై విచారణ వద్దనడం ఏమిటి?

పోలీసులు నోటీసులిస్తే తప్పుబడతారా?

మీ హయాంలో ఉద్యమకారులకు అవమానాలు

రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు మోదీ కుట్ర

చదువుకున్న సర్టిఫికెట్ చూపించరెందుకు?

రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి పురస్కారం



ఈ మధ్య కొంతమంది వారికి వారే 'తెలంగాణ జాతిపిత' అని ప్రకటిం చుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ సీఎం కేసీ ఆర్‌ను ఉద్దే శించి అన్నారు. చేసిన తప్పుల కు పోలీసులు నోటీసులిస్తే.. తెలంగాణ జాతిపితకు నోటీసులి చ్చారంటున్నారని విమర్శించారు. ఆయన నిజంగా తెలంగాణ జాతిపిత అయి తే.. ఆనాటి భారత జాతిపిత లాగా ఏ ఆదర్శాల కోసం నిలిచారో చెప్పా లన్నారు. భారత జాతిపిత ఏదైనా పదవి తీసుకున్నారా? కుటుంబం కోసం ఏమైనా అడిగారా? అని ప్రశ్నించారు.

6లో..

## నువ్వు హార్వర్డ్ వెళ్లినా..నీ చెత్త బుద్ధి మారదు..

చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో మార్పులేదు

సీఎం రేవంత్ కామెంట్స్‌పై హరీష్ రావు



6లో..

## రామగుండంలో బెదిరింపు రాజకీయం

- 1వ డివిజన్ ఏకగ్రీవంపై స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు
- అధికార పక్షం బెదిరింపులకు పాల్పడుతుందంటూ బీజేపీ ఆరోపణ



7లో..

పెద్దపల్లి జిల్లా రామగుండంలో రాజకీయ అలజడి నెలకొంది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ బీజేపీ అభ్యర్థిని బెదిరించి నామినేషన్ ఉపసంహారణ చేయించారంటు ఆ పార్టీ నాయకులు స్టేట్ ఎలక్షన్ కమిషన్‌తో సహా డీజీపీ, రామగుండం పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది.

## సర్పంచ్ ఎన్నికల్లో పోటీ కోసం

# కన్నబిడ్డను కడతేర్చిన తండ్రి

5లో..


నిజామాబాద్‌లో వెలుగు చూసిన దారుణం

స్వార్థం కోసం మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు. స్వలాభం కోసం వివాహ బంధాలను, పేగు బంధాలను కూడా తృణప్రాయంగా వదిలేస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తాను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కన్నకూతునే కడతేర్చాడు.



# ఏపీలో రాక్షస పాలన

## సీఎం చంద్రబాబుకు ముద్రగడ సంచలన లేఖ



ఏపీలో వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ నివాసాలపై టీడీపీ శ్రేణుల దాడిపై కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో రాక్షస పాలనలో దహనకాండ చూస్తున్నానని తెలిపారు. ఈ దహనకాండ కంటే కూడా ఏపీలో ఎమర్జెన్సీ పెట్టమని ప్రధానిని అడగండి అని సీఎం చంద్రబాబు నాయుడిని కోరారు.

3లో..



## తెలంగాణ సర్కార్‌కు సుప్రీంలో ఎదురు దెబ్బ

### నల్లబాలుపై పిటిషన్లు డిస్మిస్

కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకో ర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్క రించింది.

2లో..



# తెలంగాణ సర్కార్‌కు సుప్రీంలో ఎదురు దెబ్బ

## నల్లబాలుపై పిటిషన్లు డిస్మిస్



**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త నల్లబాలుపై రాష్ట్ర హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీం న్యాయస్థానం డిస్మిస్ చేసింది.**

**ఢిల్లీ:** కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది.

**హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఏమున్నదంటే..**

సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తి తోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజా స్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐ ఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదులపైన ఆక్రమ కేసులు ఇప్పటి దాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు.

హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టం గా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదు దారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి. మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదు దారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకుగానూ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

### భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ - 2026

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

భాగ్యరథి డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో "భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ - 2026" క్రికెట్ టోర్నమెంట్‌ను హెచ్ఎమ్‌టీ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త ఆకుల సతీష్  హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచి, శారీరకంగా మానసికంగా దృఢంగా తయారుచేస్తాయని తెలిపారు.టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌తో పాటు, ఆటగాళ్లను ఉత్సాహపరిచేలా అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్లేశ్వరి,ఈశ్వర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ , ప్రిన్సిపాల్ నవీన్ రాజ్  ,అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పశు వైద్యశాలను మార్చవద్దని

## ఎమ్మెల్యేకు రైతుల వినతి







**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డు గల పశు వైద్యశాల అక్కడి నుండి వేరే చోటికి మార్చవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకి వినతి పత్రం అందించిన పెద్దపల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పట్టణంలోని సాగర్ రోడ్ లో పశు వైద్యశాల పూర్వం నుంచి చాలా సంవత్సరాల నుండి ఇక్కడే ఉందని, చుట్టూ ప్రక్కల గ్రామాలకు  అనుకూలంగా ఉంటదని, ఇప్పుడు కూరగాయల మార్కెట్ అభివృద్ధిలో భాగంగా ఈ పశు వైద్యశాలను రైల్వే స్టేషన్ దగ్గరికి మార్చుటకు ఆదేశాలు ఇచ్చినారు అని తెలిసి, రైతులకు పశువులను జంతువులను హాస్పిటల్లో తరించుటకు హైవే దాటి తీసుకురావడం చాలా ఇబ్బంది పడే అవకాశం ఉందని, చుట్టుపక్కల గ్రామాలకు ఇప్పుడున్న పశువుల దావకాన అందుబాటులో ఉన్నదని, అవునా దయచేసి ఇలా స్థితిగా ఉంచగలరని రైతులు, ప్రజలు , ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో గండు రంగయ్య, ఉనుగొండ నరేష్, రమేష్,సతీష్, లక్కాకుల కనకయ్య, వైకుంఠం, తూముల సుధాకర్, కొండయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రాక్షస పాలన

## సీఎం చంద్రబాబుకు ముద్రగడ సంచలన లేఖ





**ఏపీలో వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ నివాసాలపై టీడీపీ శ్రేణుల దాడిపై కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో రాక్షస పాలనలో దహనకాండ చూస్తున్నానని తెలిపారు. ఈ దహనకాండ కంటే కూడా ఏపీలో ఎమర్జెన్సీ పెట్టమని ప్రధానిని అడగండి అని సీఎం చంద్రబాబు నాయుడిని కోరారు. ఇలాగైనా మీ పదవీకాలం పూర్తయ్యే వరకు ప్రతిపక్ష నాయకులను జైలులో పెట్టడానికి వీలవుతుందని అన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాశారు.**

**కాపులను కట్టుబట్టలతో వేరే రాష్ట్రానికి పంపించే కార్యక్రమం చేయండి**

**అమరావతి:** ఏపీలో వైసీపీ నాయ కులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ నివాసాలపై టీడీపీ శ్రేణుల దాడిపై కాపు ఉద్యమ నేత ముద్ర గడ పద్మనాభం ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో రాక్షస పాలనలో దహనకాండ చూస్తున్నానని తెలిపారు. ఈ దహన కాండ కంటే కూడా ఏపీలో ఎమర్జెన్సీ పెట్టమని ప్రధానిని అడగండి అని సీఎం చంద్ర బాబు నాయుడిని కోరారు. ఇలాగైనా మీ పదవీ కాలం పూర్తయ్యే వర కు ప్రతిపక్ష నాయకులను జైలులో పెట్టడానికి వీలవుతుందని అన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాశారు. మాజీ మంత్రులు విడుదల రజినీ, అంబటి రాంబాబు, జోగి రమేశ్‌ను ఘోరాతి ఘోరంగా అవమానించడం ఎంత వరకు న్యాయమని ముద్రగడ ప్రశ్నించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి పాలన లేదని అన్నారు. తిరుపతి లడ్డూలో నెయ్యి కల్తీ జరగలేదని సీబీఐ రిపోర్టు ఇవ్వడంతో.. మీరు చేసి ఆరోపణలు అబద్ధాలు అని తేలిపోయాయని.. వాటిని కప్పిపుచ్చుకోవడానికి ఈ డైవర్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడూ అబద్ధం ఆడవద్దని.. ఒక అబద్ధానికి 100 అబద్దాలు చెప్పినా వాటిని సరిచేయలేం జాగ్రత్త అని తన తండ్రి చెప్పేవారని ఈ సందర్భంగా ముద్రగడ గుర్తుచేశారు. ఈరోజు మీరు ఆడిన అబద్ధానికి మీరు, మీ పార్టీ ఎంతో నష్టపోయిందని చెప్పారు. సీబీఐ సిట్ రిపోర్టు ఇచ్చిన తర్వాత అయినా సరే నెయ్యి కల్తీలో పొరపాటు జరిగిందని అంటే బాగుండేదని.. మీపై గౌరవం మరింత పెరిగేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు పాలనలో ఎంతసేపు కాపు కులాన్నే టార్గెట్ చేస్తున్నారని ముద్రగడ పద్మనాభం ప్రస్తావించారు. గతంలో తన కుటుంబాన్ని, ఇప్పుడు అంబటి కుటుంబాన్ని అవమానాలకు గురిచేశారని తెలిపారు. మీరు అధికారంలోకి రావడం కోసం కాపులకు బీసీ రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపించారని గుర్తుచేశారు. ఈ కులం వారికి మీపై ఎంత కోపం ఉన్నప్పటికీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రేమతో మీకు మద్దతిచ్చామని స్పష్టం చేశారు. చంద్రబాబు జైలులో ఉన్న సమయంలో కాపుల మద్దతు వల్లనే అప్పటివరకు డీలా పడిపోయిన టీడీపీ కార్యకర్తలు రోడ్డు మీదకు వచ్చారని తెలిపారు. కానీ ఈరోజు అధికారంలోకి వచ్చాక కాపు కులానికి చెందిన వారినే టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. దయచేసి ఈ కాపు కులాన్ని ఈ రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రానికి కట్టు బట్టలతో పంపించే కార్యక్రమం చేయండని అన్నారు.

# మున్సిపోల్స్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్

**- గ్రూపులను పక్కన పెట్టి చెమటోడ్చుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**- ఇంటింటిని చుట్టేస్తున్న సిద్దిపేట డిసిసి అధ్యక్షులు ఆంక్షారెడ్డి**

**- కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు ప్రాధాన్యత**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కుటుంబం ఇంటింటిని చుట్టేస్తూ చెమటోడ్చుతున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న నర్సారెడ్డి గ్రూపులను పక్కన పెట్టి అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడం కలసి వస్తోంది. ముఖ్యంగా ప్రతి అంశంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్న ఆయన కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూండడం కలిసి వచ్చే అంశంగా మారింది. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో స్థానిక అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులకే అవకాశం కల్పించగా, తనదైన శైలిలో సీఎం రేవంత్ రెడ్డి నుండి నిధులు సాధిస్తూ అభివృద్ధికి పెద్ద పీట వేస్తుండడం శుభ పరిణామం. కాగా ఉప్పు నిప్పులా ఉన్న పలువురు కాంగ్రెస్ నేతలు ఐక్యంగా ముందుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం పరిచి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు ఆయన సతీమణి మధుశ్రీ, కూతురు సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షా రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అవినీతి, ప్రజలకు అందుబాటులో ఉండని స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ పై నిప్పులు కక్కుతున్నారు. గత రెండేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వ సొమ్మును మెక్కుతుండగా, బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని వారు ఇంటింటి ప్రచారంలో స్పష్టం చేస్తున్నారు. తనకు ఎలాంటి పదవులు లేనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుం డగా, గజ్వేల్ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతానని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొంటున్నారు. ముఖ్యం గా మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా నిధులు సాధిం చడంతో పాటు సర్వం కోల్పోయిన ముంపు బాధితుల సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర ఉంటుందని తెలిపారు. ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తెచ్చే విధంగా దృష్టి పెట్టడంతోపాటు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పథకాలతో పాటు పేదల వ్యక్తిగత పథకాలకు ప్రాధా న్యత ఇచ్చి అర్హు లైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డులు వర్తింప జేయనున్నట్లు చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆశీర్వదించాలని తన ప్రచారం లో గజ్వేల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రకృతి ప్రసాదం ఉన్నా

# అభివృద్ధికి ఆమడ దూరం

**శాశ్వత బస్టాండ్ లేక భక్తులు అష్ట కష్టాలతో నరకం**

**అధికారుల స్పందన కరువుతో సందర్శన భక్తులు ఆగ్రహం**

**జైపూర్ : వాస్తవం**





వేలాల గ్రామం నుంచి శివ్వారం వైపు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో మొసళ్ల సంరక్షణ కేంద్రం ఉన్న ప్రాంతం ఒకవైపు సహజ సౌందర్యంతో, మరోవైపు ఆరాధనీయమైన పుణ్యక్షేత్ర వాతావరణంతో విరాజిల్లుతోంది. అయితే ఇంతటి విశిష్టత కలిగిన ప్రాంతం ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోకపోవడం భక్తుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.

ప్రకృతి ప్రసాదించిన అందం ఉన్నా, మనుషులు కల్పించాల్సిన సౌకర్యాలు లేకపోవడం ఈ ప్రాంతానికి శాపంగా మారిందని స్థానికులు అంటున్నారు. రవాణా సదుపాయాలు లేకపోవడం, బస్సులు నేరుగా రాకపోవడం, శాశ్వత బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడం వల్ల భక్తులు గట్టు మల్లన్న గుట్ట పైకి చివరి మూడు కిలోమీటర్లు కాలినడకనే ప్రయాణించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.

తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి స్థలాలు, నీడ ఏర్పాట్లు వంటి కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం పాలనాపరమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని భక్తులు మండిపడుతున్నారు. ప్రజల విశ్వాసం ఉన్న చోట ప్రభుత్వ బాధ్యత మరింత పెరగాలని వారు అభిప్రాయపడుతున్నారు.

ఈ ప్రాంతానికి శాశ్వత బస్టాండ్ ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా బస్సు సర్వీసులు నడిపితే భక్తులకు పెద్ద ఉపశమనం కలుగుతుందని ప్రజలు అంటున్నారు. అలాగే ఎండోమెంట్ శాఖ, రవాణా శాఖ, పర్యాటక శాఖలు సమన్వయంతో అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నారు. ఈ పుణ్యక్షేత్రాన్ని సమగ్రంగా అభి వృద్ధి చేస్తే రానున్న రోజుల్లో ఇది ఒక ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారుతుందని స్థానికులు విశ్వసిస్తున్నారు. భక్తుల రాక పెరిగితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రభుత్వానికి ఆదాయం కూడా సమృద్ధిగా లభిస్తుందని వారు చెబుతున్నారు.

శ్రీశ్రీ భావనను తలపించేలా ప్రజలు ఒకటే మాట అంటున్నారు.భక్తి ఉండే చోట భద్రత ఉండాలి.నమ్మకం ఉన్న చోట నడిచే దారి ఉండాలి.ప్రకృతి ఇచ్చిన వరాన్ని పాలన నిర్లక్ష్యం చేయకూడదు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత బస్టాండ్ ఏర్పాటు చేసి, బస్సు సౌకర్యాలు కల్పించి, ఈ ప్రాంతాన్ని ప్రజలకు అందుబాటులో ఉన్న పర్యాటక, పుణ్యక్షేత్ర కేంద్రంగా అభివృద్ధి చేయాలని భక్తులు, స్థానికులు ఏకగ్రీవంగా కోరుతున్నారు.ఇది ఒక ప్రాంతపు కోరిక మాత్రమే కాదు, సమాజపు అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలవేళ క్యాతనపల్లి కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి

**క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి స్వయంగా రంగంలోకి దిగనున్న కవిత**

**వాస్తవం :రామకృష్ణాపూర్ టౌన్**




మంత్రి వివేక్ గెలుపు కోసం అడుగడుగునా పనిచేసిన క్యాతనపల్లి మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బింగి శివాని శివకిరణ్‌కు అదే పార్టీ నుంచి తీరని అవమానం ఎదురైంది. మున్సిపల్ ఎన్నికల వేళ తనకు అన్యాయం జరుగుతోందన్న అసంతృప్తితో ఆయన కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి, హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జాగృతిలో చేరారు.మంత్రి వివేక్ కంటే ముందే కాంగ్రెస్‌లో చేరిన శివకిరణ్ సేవలకు పార్టీ లోపల కనీస గుర్తింపూ లేకపోవడం, ఎన్నికల సమయంలో కీలక నేతలను పక్కన పెట్టే ధోరణిపై పార్టీ తీరే ప్రశ్నార్థకంగా మారింది. అధికారానికి దగ్గరైనవారికే అవకాశాలు... పోరాటం చేసినవారికి పక్కదారి అన్న సంకేతమే ఈ పరిణామం ఇస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.శివాని శివకిరణ్‌తో పాటు జంగంపల్లి మల్లయ్య ఇతర యువకులు జాగృతిలో చేరారు.



## జాతర వేలాల్లో పారదర్శకతకు పెద్దపీట

**జైపూర్ : వాస్తవం**

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15 నుంచి 18, 20 26 వరకు నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు సంబంధించి పార్కింగ్, కొబ్బరికాయలు, మరమరాలు (బోల్ పేలాలు) విక్రయాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు.ఈ వేలం కార్యక్రమాన్ని సర్పంచ్ దేగ స్వప్న నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొన్నారు. మొదటగా నిర్వహించిన కొబ్బరికాయల వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను మించి పోటీగా బిడ్డింగ్ జరిగింది. ఈ వేలంలో జక్కం భాస్కర్ రూ. 4,00,000లకు వేలాన్ని దక్కించుకున్నారు. ఈ మొత్తం జాతర నిర్వహణకు ఆర్థికంగా బలాన్నిచ్చే కీలక అంశంగా నిలిచింది.







## సర్పంచ్ ఎన్నికల్లో పోటీ కోసం

# కన్నబిడ్డను కడతేర్చిన తండ్రి

### నిజామాబాద్‌లో వెలుగు చూసిన దారుణం

**నిజామాబాద్ :** ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న మానవీయ విలువలు పూర్తిగా మంటగలిసిపోతున్నాయి. స్వార్థం కోసం మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు. స్వలాభం కోసం వివాహ బంధాలను, పేగు బంధాలను కూడా తృణప్రాయంగా వదిలేస్తున్నారు. నిలువెల్లా స్వార్థం నిండిన కొందరు మనుషులు కని పెంచుకున్న తమ పిల్లలను కిరాతకంగా చంపడానికి కూడా ఏమాత్రం వెనుకాడటం లేదు.

తాజాగా నిజామాబాద్ జిల్లాలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తాను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కన్నకూతునే కడతేర్చాడు. వివరాల్లోకి వెళ్తే.. పాండురంగ అనే వ్యక్తి మహారాష్ట్రలోని కేరూరు సర్పంచ్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే అక్కడి నిబంధనల ప్రకారం ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా పోటీ చేయడానికి అర్హత లేదు. కానీ పాండురంగకు మాత్రం ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎలాగైనా సర్పంచ్‌గా పోటీచేయాలని నిర్ణయించుకున్న అతడి మనసులో దుర్బుద్ధి పుట్టింది. తన పెద్ద కూతురును చంపేస్తే ఇంకా ఇద్దరు పిల్లలే ఉంటారు కాబట్టి పోటీకి ఎలాంటి ఇబ్బంది ఉండదని.. కన్న బిడ్డ హత్యకు పథకం వేశాడు. పథకం ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లికి పెద్దకుమార్తె ప్రాచీని తీసుకొచ్చాడు. కన్నతండ్రి వెంట తీసుకెళ్తున్నాడనే సంతోషంతో, తోడుగా ఉన్నాడనే ధైర్యంతో ఆ అమాయకురాలు అతడి వెంట వెళ్లింది. అక్కడ నిజాం సాగర్ కాలువలో నీళ్లను చూద్దామనే నెపంతో కాలువ ఒడ్డుకు తీసుకె ళ్లాడు. తండ్రితో కలిసి ఆనందంగా నీటి పరవళ్లను చూస్తున్న ప్రాచీపట్ల తండ్రి నమ్మక ద్రోహం చేశాడు. ఆమెను అమాంతం కెనాల్‌లోకి తోసి ఇంటికి వెళ్లాడు. పోలీసుల దర్యాప్తులో నింది నేరం అంగీ కరించడంతో అరెస్ట్ చేశారు.



## 25 శాతం తగ్గనున్న

# పదో తరగతి సిలబస్

### వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు చేయనున్న కేరళ



విద్యారంగంలో ముందుండే రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకున్న కేరళ.. మరో కీలక మార్పు దిశగా అడుగులేయబోతుంది. పదో తరగతి విద్యార్థులపై అకడమిక్ భారాన్ని తగ్గించేందుకు 25 శాతం సిలబస్ తగ్గించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కేరళలోని కొల్లాంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి వి.శివకుట్టి ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమలవుతుందని ఆయన వెల్లడించారు. విద్యార్థులపై ప్రస్తుతం సిలబస్ ఎక్కువగా ఉండటంతో ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సిలబస్ తగ్గించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడి ప్రభుత్వాన్ని చాలా కాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నిపుణుల సూచన మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి సిలబస్‌ను 25 శాతం తగ్గించనున్నారు. ఇందుకు సంబంధిత కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిలబస్‌లో 25 శాతం తగ్గుతుందని, అయితే, కంటెంట్ మాత్రం మారకుండా చూసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని, ఒత్తిడి తగ్గించాలనే లక్ష్యంతోనే, విశాల దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, స్టూడెంట్ ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ అందిస్తామన్నారు. మరో వైపు సిలబస్ తగ్గించడం ద్వారా విద్యా వ్యవస్థ బలహీనమవుతుందంటూ, ప్రమాణాలు దెబ్బతింటాయంటూ కొందరు నిపుణులు, పేరెంట్స్ చేస్తున్న వాదనను మంత్రి తప్పుబట్టారు. అలాంటి వాదనలో నిజం లేదని, ఏ సిలబస్ తొలగించినా జాగ్రత్తగా, బాధ్యతగా చేస్తామన్నారు. సిలబస్‌లోని కీలక, మూల అంశాల్ని తొలగించబోమన్నారు. అయితే, ప్రతి స్థాయిలో ఏ అంశం మరోసారి రాకుండా చేయడం ద్వారా సిలబస్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల పిల్లలపై పరీక్షల ఒత్తిడి తగ్గుతుందని వ్యాఖ్యానించారు.



**విద్యారంగంలో ముందుండే రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకున్న కేరళ.. మరో కీలక మార్పు దిశగా అడుగులేయబోతుంది. పదో తరగతి విద్యార్థులపై అకడమిక్ భారాన్ని తగ్గించేందుకు 25 శాతం సిలబస్ తగ్గించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కేరళలోని కొల్లాంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమం లో విద్యాశాఖ మంత్రి వి.శివకుట్టి ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమల వుతుందని ఆయన వెల్లడించారు.**

# మీరెలా జాతిపిత?

మీరు ఏ ఆదర్శాల కోసం నిలిచారు?

నేరాలపై విచారణ వద్దనడం ఏమిటి?

పోలీసులు నోటీసులిస్తే తప్పుబడతారా?

మీ హయాంలో ఉద్యమకారులకు అవమానాలు

రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు మోదీ కుట్ర

చదువుకున్న సర్టిఫికెట్ చూపించరెందుకు?

రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి పురస్కారం



**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 2 :**

ఈ మధ్య కొంతమంది వారికి వారే 'తెలంగాణ జాతిపిత' అని ప్రకటించుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ సీఎం కేసీ ఆర్‌ను ఉద్దేశించి అన్నారు. చేసిన తప్పులకు పోలీసులు నోటీసులిస్తే.. తెలంగాణ జాతిపితకు నోటీసులిచ్చారంటున్నారని విమర్శించారు. ఆయన నిజంగా తెలంగాణ జాతిపిత అయితే.. ఆనాటి భారత జాతిపితలాగా ఏ ఆదర్శాల కోసం నిలిచారో చెప్పాలన్నారు. భారత జాతిపిత ఏదైనా పదవి తీసుకున్నారా? కుటుంబం కోసం ఏమైనా అడిగారా? అని ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం జూ బ్లీహిల్స్ లోటస్‌పాండ్ లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోదుడు రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ పురస్కారాన్ని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం రేవం త్‌రెడ్డి చేతులమీదుగా ప్రదానం చేశారు. అంతకుముందు రావి నారాయణరెడ్డి చిత్రపటానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు మొదలు తెలంగాణ సమాజాన్నంతా ఏకం చేసే బాధ్యత నిర్వర్తించిన ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుడు కాదా? అని ప్రశ్నించారు. ఇంటి తలుపులు బద్దలు కొట్టించి మరీ పోలీసులతో ఈడ్చుకుపోయేంత నేరం ఆయనేం చేశారని నిలదీశారు. "మీరు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమకారులను ఏ విధంగా అవమానించారో మర్చిపోయారా? ఇప్పుడు మీ తలుపులు ఎవరూ బద్దలు కొట్టలేదే? చేసిన తప్పులకు నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మన్నారు అంతే కదా! అధికార నివాసానికి వస్తామని అధికారులంటే ఫామ్‌హౌజ్‌కు వచ్చి రాసుకొమ్మంటారా? ఇదెక్కడి జాతిపిత విధానం?" అని రేవంత్ ధ్వజమెత్తారు. రాచరిక పోకడలు, అరాచక శక్తులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో నాయకత్వ స్థానాన నిలిచి పోరాడిన గొప్ప సాహసి రావి నారాయణరెడ్డి అంటూ సీఎం రేవంత్ కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పేద ప్రజల కోసం 500 ఎకరాలు దానం చేసిన మానవతామూర్తి అని అన్నారు. 60 ఏళ్లు దాటిన తర్వాత ప్రజలకు స్ఫూర్తినిస్తూ.. పార్టీ, రాజకీయ పదవుల నుంచి స్వచ్ఛందంగా వైదొలిగిన గొప్పనేత రావి నారాయణరెడ్డి అని శ్లాఘించారు. ఆయన త్యాగాలు ఆదర్శనీయమని, ఆయన ఔన్నత్యాన్ని భావితరాలకు చాటేలా మంచి కార్యక్రమాలు చేపట్టే బాధ్యత తమ ప్రభుత్వానిదని ప్రకటించారు. "ప్రపంచంలో ఎక్కడైనా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, మానవ హక్కుల కోసం కొట్లాడిన చేగువేరా మొదలు రావి నారాయణరెడ్డి వరకు ఎంతో మంది సర్వం కోల్పోయారు. ఆస్తులు, అంతస్తులు త్యాగం చేశారు. అలాంటి త్యాగధనులను జాతిపితలుగా, ఉద్యమకారులుగా ప్రజలు కీర్తించారు. అంతేతప్ప.. వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో పదవులన్నీ మీరే తీసుకుంటిరి. వందల ఎకరాల ఫామ్‌హజ్‌లు మీకే వచ్చె. టీవీలు, పత్రికలు, వేలకోట్ల రూపాయల వ్యాపారాలు మీకే వచ్చె. చేయాల్సిన తప్పులన్నీ మీరే చేస్తిరి. కాంట్రాక్టులు మీరే పంచుకుంటిరి. ఇంత చేసిన తర్వాత మీరెట్లా జాతిపిత అయితరు? ఉద్యమకారుడెలా అయితరు?" అని రేవంత్ అన్నారు.

ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఉంటుంది కానీ, నేరపూరితమైన పనులు చేయడానికి, ఆ నేరాలను విచారించవద్దనడానికి స్వేచ్ఛ లేదు. అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడితే ప్రజాస్వామ్యంలో విచారణ తప్పదు" అని సీఎం రేవంత్ అన్నారు. శిబుసోరెన్, లాలూ ప్రసాద్, జయలలిత, యడ్యూరప్ప లాంటి మాజీ సీఎంలు విచారణ ఎదుర్కోలేదా? అని ప్రశ్నించారు. చట్టాలకు ఎవరమూ అతీతులం కాదన్నారు. తాను హార్వర్డ్‌కు వెళ్లినా రాష్ట్ర రాజకీయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నానని తెలిపారు. నాణేనికి రెండు వైపులు ఎలాగో.. ప్రజలకు కూడా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు అంతే అవసరమని సీఎం రేవంత్ అన్నారు. కానీ, ప్రస్తుతం మోదీ లాంటి వాళ్లు 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అంటున్నారని, ఈ పేరుతో వన్ పర్సన్ - వన్ పార్టీ విధానాన్ని దేశంలో తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ 400 సీట్లు అడిగింది రాజ్యాంగంలో మార్పులు తేవడానికి కాదని, రా జ్యాంగాన్నే రద్దు చేయడానికని ఆరోపించారు. అయితే ప్రజలు సింపుల్ మెజారిటీ కూడా ఇవ్వకుండా తెలివిగా వ్యవహరించి ఆ పార్టీని నియంత్రించారని తెలిపారు. ఇప్పుడు.. ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కాలరాయాలన్న కుట్ర జరుగుతోందన్నారు. "ఈరోజు అనవసరమైనవి ఎన్నో అడుగుతున్నారు. మీ తాత ముత్తాతలు ఎక్కడ పుట్టారో ఆధారాలు చూపించమంటున్నారు. దీనిపై రాహుల్‌గాంధీ ఒకే ఒక్కటి అడిగారు. 'మోదీగారూ మీరు చదువుకున్న సర్టిఫికెట్ చూపించండి' అని. అది మాత్రం ఆయన చూపించరట. చదువుకున్నది నిజమైనప్పుడు సర్టిఫికెట్ చూపించానికి వచ్చిన సమస్య ఏంటి? మీరు చదువుకున్న సర్టిఫికెటే ఒక రహస్యమైనప్పుడు.. చదువురాని నిరుపేదలపై నిబంధనలు రుద్ది వాళ్ల ఓటు హక్కును కాలరాయాలని చూడడం దుర్మార్గం కాదా? రాజ్యాంగంపై దాడి జరుగుతోంది. దీనిపై మనమంతా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి" అని రేవంత్ అన్నారు. ఇప్పటివరకు తాను అందుకున్న పురస్కారాలన్నింటి కన్నా రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ అవార్డు అత్యంత విలువైనది, ప్రతిష్ఠాత్మకమైనదిగా భావిస్తున్నట్లు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 'భారత రాజ్యాంగం - భావప్రకటనా స్వేచ్ఛ' అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. రావి నారాయణరెడ్డి రాసిన 'తెలంగాణ నగ్నసత్యం' చారిత్రక పత్రంపై విశ్వవిద్యాలయాలు కేంద్రంగా పరిశోధన జరగాలన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు భావప్రకటనా స్వేచ్ఛ అని, అయితే పరిమితులు లేని భావప్రకటనా స్వేచ్ఛను అనుమతించలేదని చెప్పారు. ఇందుకు సంబంధించి 1951, 1963ల నాటి రాజ్యాంగ సవరణల్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాపరెడ్డి, సీపీఐ నాయకులు కె.నారాయణ, చాడ వెంకటరెడ్డి, అజీజ్‌పాషా, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, నెల్లికంటి సత్యం, గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రావి నారాయణరెడ్డి మనుమరాలు ప్రతిభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు హార్వర్డ్ వెళ్లినా.. నీ చెత్త బుద్ధి మారదు..

**సీఎం రేవంత్ కామెంట్స్‌పై హరీష్ రావు**

హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు హరీష్ రావు. ద్వేష రాజకీయాలకు, నరం లేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డి నాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు. ఉద్యమకారులపైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి? అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి? లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి..? నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.



# రామగుండంలో బెదిరింపు రాజకీయం

**- 1వ డివిజన్ ఏకగ్రీవంపై స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు**

**- అధికార పక్షం బెదిరింపులకు పాల్పడుతుందంటూ బీజేపీ ఆరోపణ**

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా రామగుండంలో రాజకీయ అలజడి నెలకొంది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ బీజేపీ అభ్యర్థిని బెదిరించి నామినేషన్ ఉపసంహారణ చేయించారంటూ ఆ పార్టీ నాయకులు స్టేట్ ఎలక్షన్ కమిషన్‌తో సహా డీజీపీ, రామగుండం పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం....ఎన్టీపిసి ఇందిరమ్మ కాలనికి చెందిన రీమా బిశ్వాస్ పంకజ్ కుమార్ 1వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసింది. అదే డివిజన్ లో కాంగ్రెస్ పక్షాన మడిపెల్లి మల్లేష్ మల్లేష్ సతీమణి కూడ నామినేషన్ దాఖలు చేశారు. అయితే పంకజ్ ఎన్టీపిసి ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేస్తున్నారు. అతడు పనిచేసే కాంట్రాక్ట్ ద్వారా పోలీసులు పంకజ్‌ను పిలిపించారు. నామినేషన్ ఉపసంహారణ చేసుకోకపోతే గంజాయి కేసు నమోదు చేస్తామని బెదిరించారని ఆరోపిస్తూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాక కాంగ్రెస్ అభ్యర్థిని భర్త మడిపెల్లి మల్లేష్ అనుచరులు కూడా చంపుతామని బెదిరించారని పేర్కొంది. దీంతో గత్యంతరం లేక తాను నామినేషన్ ఉపసంహారణ చేసుకున్నామని తెలిపారు. దీనిపై స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.





## క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు మానసికోల్లాసం

**మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు**

**వాస్తవం :గోదావరిఖని ఆర్సీ**



గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు రామగిరి లావణ్య నాగరాజు పేర్కొన్నారు. ముస్త్యాల క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టోర్నీలో పాల్గొనే ప్రతి టీమ్‌కు బ్యాట్స్ పంపిణీ చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.నగదు బహుమతుల వివరాలు యువతను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌లో ఆకర్షణీయమైన నగదు బహుమతులను మొదట బహుమతి 1000 రెండవ బహుమతి 500 ఇవ్వడం జరిగింది.ముస్త్యాల యువత కృషితో..క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని లావణ్య నాగరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

**అధికారులతో పనులను పరిశీలించిన**

## కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావ్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, ప్రజల స్థానిక సమస్యలను అధికారులకు చేరవేస్తూ, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయరావు సోమవారం అధికారులు ఎ.ఈ.తో కలిసి డివిజన్‌లోని ప్రాంతాలు అయిన రహ్మత్‌నగర్ యాదగిరినగర్‌లోని మరమ్మతులకు నోచుకోని రోడ్లు, శాంక్షన్ అయిన అభివృద్ధి పనులకు నోచుకోని రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ ముదిరాజ్, విజయ్‌తో పాటు వివిధ హోదాల సీనియర్ నాయకుల, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

**విశ్వవేదికలపై తెలంగాణ క్రీడాకారులు**

## రాణించాలన్నదే ప్రభుత్వ సంకల్పం

**సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**శంకరపట్నం : వాస్తవం :**

క్రీడలకు సంబంధించిన ఒలంపిక్ వంటి విశ్వవేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలంపిక్స్ లో భారత ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పతకాల సాధనలో వెనుకబడిపోతున్నారని, ఈ కారణంగా విశ్వవేదికలపై అవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ఇప్పించేందుకు పూనుకొన్నారని చెప్పారు. ఒలంపిక్స్‌లో పతకాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఆ దిశగా ముందడుగు వేసిందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్‌లో దేశానికి అత్యుత్తమ క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం నుంచి అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రీడా పాలసీలో భాగంగానే ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నదని,అందులో భాగంగానే సీఎం కప్ పోటీలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గురు వులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,ఎంపిడీవో కృష్ణ ప్రసాద్, తహశీల్దార్ సురేఖ, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మీనారాయణ, కేశవపట్నం సర్పంచ్ రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సుభాష్ , మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జంపయ్య, గొట్టె మధు, కుమార్ పాల్గొన్నారు.

## దేవుని తండాలో ఉపాధి పనుల ప్రారంభం

**వాస్తవం : చందుర్తి:**



చందుర్తి మండల పరిధిలోని దేవుని తండా గ్రామ పంచాయితీలో ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ భూక్యా మోహన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి కూలీలతో కలిసి ఆయన పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఆమని, ఉప సర్పంచ్ నూనావత్ భిక్కు, సీనియర్ మెట్ భూక్యా గబ్బర్ సింగ్, వార్డు సభ్యులు భూక్యా వినోద లక్ష్మణ్, భూక్యా నీలా రెడ్డి, రైతు కూలీలు అజ్మీరా చంద్రు, భోజ్యా, రాజు, భిక్షీ, తిరుపతి, శ్రీను, రాములు, గున్యా, మహేష్, అనిల్, రాజు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఉద్యోగులతో సమీక్ష

వాస్తవం : వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఆలయం ఉద్యోగులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల ఫిబ్రవరి 14,15,16 తేదీల్లో జరగనున్న మహాశివరాత్రి జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు.అలాగే ఇటీవల నిర్వహించిన సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా ఆలయ ఉద్యోగులు సమన్వయంతో విధులు నిర్వహించి, భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతరను విజయవంతంగా నిర్వహించినందుకు ఈవో సిబ్బందిని అభినందించారు.ఆ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, రాబోయే మహాశివరాత్రి జాతరను మరింత సమర్థవంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా పని చేసి, మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయాలని ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి పిలుపునిచ్చారు.

# పాలక వర్గానికి గౌడ కులస్తులు సన్మానం

వాస్తవం: చందుర్తి



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గ్రామ శ్రీ రేణుక దేవత ఎల్లమ్మ సిద్ధోగం సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు స్థానిక గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ... గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగంకు మంగళవారం జరిగుతుందని, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు, ప్రజలు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద,ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, వార్డ్ సభ్యులు అర్షం లావణ్య, అర్షం అనూష, పాటి రేణుక,ఈసరి శిల్ప, లింగాల శ్రీనివాస్, తూం గణేష్,పాటి సుధాకర్,గుంటపెల్లి నారాయణ,పిట్ల మనోహర్, గ్రామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, గౌడ కులస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయానికి రూ.50 వేల విరాళం

జైపూర్ : వాస్తవం



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో శివాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ బేధ దుర్గాప్రసాద్ లాస్య గ్రామ శివాలయ అభివృద్ధి కోసం రూ.50,000 (యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.శివుని కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు వార్డు మెంబర్ తెలిపారు.గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తామని అన్నారు, శివాలయ అభివృద్ధికి విరాళం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ పెద్దలు కొనియాడారు. మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎండి. ఫయాజ్, ఉపసర్పంచ్ శివ, నామాల సాయికిరణ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# సనుగుల పాఠశాలను సందర్శించిన జిల్లా అధికారి

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారంరాజన్న సిరిసిల్ల జిల్లా విద్యా శాఖ సెక్టోరియల్ అధికారి దబ్బెడ హనుమండ్లు సందర్శించి పాఠశాల పనితీరును, తరగతి గది బోధనా కార్యక్రమాలను ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పనితీరును, పర్యవేక్షించి, పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. సర్వ శిక్ష అభియాన్ లో భాగంగా, విద్యా బోధనలో సాంకేతికత ను జోడించి, బోధనా మెరుగు పరచడానికి కృషి చేయాలని, దీంట్లో భాగంగా పాఠశాలకు, మంజూరు అయిన ఇంటరాక్టివ్ పానెల్ బోర్డును, అమర్చుటకు కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి అనువైన తరగతి గది పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది కి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది హరీష్, కార్తిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లంబులాద్రి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

రథోత్సవం నిర్వహించిన-సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజన్న సేవా సమితి చైర్మన్- మనాలి ఠాగూర్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె స్రవంతి -- సుధాకర్ సర్పంచ్ ఆధ్వర్యంలో లంబులాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఒ రథోత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ పవిత్ర కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారు.స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : సిరిసిల్ల



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుం దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్‌లు,సభలు, సమావేశా లు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి. జె వినియోగించా రాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కా బట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సిఎంకప్

**అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్**

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ అంతర్గాం టి. టి.ఎస్.లో పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం.కప్ ఆటల పోటీలు ఉదయం 10-00 గంటలకు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, కోకో,వాలీబాల్,క్రీడలు నిర్వహించారు. క్రీడా ప్రారంబోత్సవాన్ని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్,ఎం.పి.డి.ఓ. తిరుపతి,ఎం.ఇ.ఓ. ఏకాంబరం,అంతర్గాం సర్పంచ్ రవి కుమార్, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక,నిర్మల వివిధ పాటశాలల అధ్యాపకులు, ఉన్నతాదికారులు కబడ్డీ ఆటలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడల్లో అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ పోటీల్లో గెలిచిన విజేతలకు తేది:03.02.2026 రోజున బహుమతి ప్రాదానం చేయబడుతుందని,ఈ కార్యక్రమములో మెడికల్ క్యాంప్ ను కూడా నిర్వహించటం జరిగిందని.ఈ కార్యక్రమం లో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్






పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం, టీ టీ ఎస్ అంతర్గాం సర్పంచ్ రవి కుమార్ నాయక్, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల, అంతర్గాం, పోట్యాల గ్రామాల క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## గీత కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి మండలం అప్పన్న పేటలో ఇటీవల ప్రమాద వశాత్తు తాటి చెట్టుపై నుండి క్రింద పడి మరణించిన బూరుగు సదయ్య కుటుంబానికి తెలంగాణ గౌడ యూనిఫామ్ సొసైటీ తరుపున రిటైర్డ్ సిఐ చిప్ప రాజ మౌళి గౌడ్ 51000/- యాభై ఒక్క వేయి రూపాయలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదయ్య కుటుంబానికి అన్నివేల ఆదుకుంటామని,వారి పిల్లల చదువు బాధ్యత మాదేనని,వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ నాయకులు గోపగోని సారయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, పడాల కొమురయ్య గౌడ్,కుమార్ గౌడ్, సదానందం గౌడ్, పడాల సతీష్ గౌడ్,బండారి సునీల్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ నిర్మాణానికి భూ సేకరణ చేయండి

**స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్**

**వాస్తవం : చందుర్తి**

వేములవాడ నియోజకవర్గానికి చందుర్తి మండల కేంద్రంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంజూరైనట్లు, నిర్మాణానికి ప్రభుత్వ భూమి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ కోరారు. చందుర్తి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చందుర్తి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పలు అంశాలను చర్చించారు. చందుర్తి బోడగుట్ట ప్రాంతంలో సుమారు 54 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటుందని,పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్స్ స్కూల్ నిర్మించినట్లయితే అభివృద్ధిలో వెనుకబడిన చందుర్తి మండలానికి న్యాయం చేకూరుతుందని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చందుర్తి అంబేద్కర్ బస్టాండ్ వద్ద శుక్రవారం ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభించి తహసిల్దార్ కార్యాలయానికి తరలివెళ్లి బోడగుట్ట 442 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి కబ్జాకు గురైన భూములను గుర్తించి హద్దులు ఏర్పాటుచేసి నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,మేధావులు,క్రీడాకారులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బడులను బ్రతికించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందుర్తి



స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్,వార్డు సభ్యులు మట్కం మల్లేశం,గొల్లపల్లి రేచల్-హరిబాబు,తోట శ్రీనివాస్,మర్రి రమేష్,లింగంపల్లి జమున- మదన్, నేరెళ్ల రాజేందర్,అత్తెన పద్మ- రాజయ్య,తదితరులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంతా..ఆగమాగం

**అవినీతిలో కూరుకుపోయిన తెలంగాణ హెచ్సీఏ**

**తెలంగాణ,ముంబై హైకోర్టు కోర్టు చెప్పిన పట్టించుకోని హెచ్సీఏ**

**కేసులు పెండింగ్లో ఉండగా..**

**టీం 20 లీగులు ఎలా నిర్వహిస్తారు?**

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల నర్సింగ్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు బీసీసీఐ గుర్తింపు ఇవ్వాలని. బాంబే హైకోర్టు కూడా హెచ్సిఏ కు గుర్తింపు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిన కూడా.. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ .. బీసీసీఐ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ..తెలంగాణ జిల్లాల క్రికెట్ క్రీడాకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్న హెచ్ సి ఏ విధానాన్ని టిసిఏ మంచిర్యాల జిల్లా పక్షాన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే హెచ్సీఏ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి 170 కోట్ల స్కామ్లో అరెస్టై జైలుకు వెళ్ళింది అందరికీ విధితమే. ఇప్పటికీ బాంబే హైకోర్టులో తెలంగాణ హైకోర్టులో ఐదు కేసులు పెండింగ్లో ఉన్నాయి. కేసులు పెండింగ్ ఉండంగా టి 20 తెలంగాణ లీక్స్ నిర్వహిస్తామని హెచ్సీఏ ప్రకటించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. హెచ్ సి ఏ పాలక మండలిలో ఉన్న సభ్యులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సందర్భంలో అట్టి పాలకమండలని రద్దు చేయాలని బీసీసీఐ బోర్డును టి సి ఏ రాష్ట్ర కార్యదర్శి ధరం గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అండర్ -16 సెలక్షన్ పేరుతోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టును ఎంపిక చేసినట్టు జనవరి 26 తారీఖున హెచ్సీఏ బాధ్యులు పోరాండ్ల ప్రదీప్. కోదాటి ప్రదీప్ లు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టును ప్రకటించారు. ఇట్టి జట్టు, మిగతా జిల్లాల జట్టుతో పోటీపడి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాల్సింది.కానీ..ఆల్రెడీ అండర్ 16 హెచ్సీఏ రాష్ట్ర జట్టును మిగతా రాష్ట్ర జట్టుల లీక్స్



నిర్వహించారు. అంటే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అండర్ 16 క్రికెట్ క్రీడాకారులను మోసం చేసిన హెచ్సీఏ బాధ్యులపైన క్రిమినల్ చీటింగ్ కేసు పెట్టాలని మంచిర్యాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఫిర్యాదు చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మాకొండ శిఖరంపై త్రివర్ణ పతాకం

**1 ఫిబ్రవరి 2026 తెల్లవారుజామున 1:35 గంటలకు పర్వతారోహణ చేసిన భూక్యా యశ్వంత్**

**భారతదేశం,ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఎత్తైన శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా ముందుకు..**

**వాస్తవం : మరిపెడ**

ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మా కొండ (జింధగడ శిఖం) పర్వతంపై భారత త్రివర్ణ పతాకం ఎగిరింది. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యాతండాకు చెందిన భూక్యా రామ్మూర్తి–జ్యోతి దంపతుల కుమారుడు యశ్వంత్ ఆంధ్రప్రదేశ్‌లోని ఎత్తైన అర్మా కొండ (జింధగడ శిఖరం) పర్వతాన్ని ఆదివారం రాత్రి అవలీలగా అధిరోహించారు. ఈ యాత్రఅతని పర్వతారోహణ ప్రయాణంలో మరో ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. పర్వతారోహకుడు యశ్వంత్ భారతదేశంలోని 28 రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను మరియు ఏడు ఖండాల్లోని ఏడు శిఖరాలను అధిరోహించాలనే అంకితభావంతో కూడిన లక్ష్యంతో యశ్వంత్ ఉన్నాడు, సాహసం, క్రమశిక్షణ మరియు పట్టుదల ద్వారా యువ భారతీయులను ప్రేరేపించడమే లక్ష్యంగా యశ్వంత్ దేశవ్యాప్తంగా ఎత్తైన పర్వతారోహణ ప్రచారంలో భాగంగా అర్మా కొండ యాత్ర జరిగింది. ఈ విజయంతో యశ్వంత్ ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అస్సాం, రాజస్థాన్ మరియు ఒడిశాలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించారు. 28 స్టేట్స్ హై పాయింట్స్ ఛాలెంజ్‌ను పూర్తి చేసే దిశగా తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తున్నారు.యశ్వంత్ అనేక సవాలుతో కూడిన అంతర్జాతీయ ఎత్తైన యాత్రలను విజయవంతంగా పూర్తి చేశాడు, వాటిలో దక్షిణ ఆఫ్రికా టాంజానియాలోనికిలిమంజారో పర్వతం (5,895 మీటర్లు), రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు), ఆస్ట్రేలియాలోని మౌంట్ కోస్సియుస్కో (2,228 మీటర్లు), నేపాల్ లోని మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు), లడఖ్ లోని మౌంట్ కాంగ్ యాట్సే 2 (6,250 మీటర్లు), అరుణాచల్ ప్రదేశ్ లోని మౌంట్ గోరిచెన్ (6,488 మీటర్లు) ఎత్తైన పర్వతాన్ని అతి పిన్న వయస్కుడు యశ్వంత్ విజయవంతంగా అధిరోహించాడు. ఈ విజయవంతమైన అధిరోహణ తర్వాత తన ఆలోచనలను పంచుకున్న యశ్వంత్,అంకితభావం, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, బలమైన మానసిక ఓర్పు యువ



భారతీయులు పర్వతారోహణ, సాహస క్రీడలలో అసాధారణ లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయనే తన నమ్మకాన్ని ప్రతి శిఖరాగ్ర సమావేశం బలపరుస్తుందని యశ్వంత్ పేర్కొన్నాడు.జాతీయ,అంతర్జాతీయ పర్వతారోహణ లక్ష్యాలను సాధించడానికి,అత్యున్నత శిఖరాలపై భారతదేశానికి గర్వంగా ప్రాతినిధ్యం వహించడానికి దగ్గరగా వెళుతున్నప్పుడు రాబోయే యాత్రలకు సన్నాహాలను కొనసాగిస్తున్నట్లు యశ్వంత్ తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు

# ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ప్రోత్సాహం

**కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి సిఐ అనిల్**

**వాస్తవం : ఆందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించారు.పట్టణంలోని ఆక్సఫర్డ్,డాన్ వాస్కో, కెమ్ బ్రిడ్జి, నియో వివేకానంద,సాయి కృష్ణవేణి,దేవర పాఠశాల వారు సీసీ కెమెరాలు ఏర్పాటుకు 50 వేల రూపాయలు జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కెమెరాల ఏర్పాటుదారు లైన గౌస్,హాఫీజ్‌లకు అందజేశారు,ఈ డబ్బుతో పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో రెండు,అందోల్ అంబేద్కర్ స్టాచు ప్రాంతంలో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ,పట్టణంలోని స్వచ్ఛంద సంస్థ లు ఇలాగే ముందుకు వచ్చి సాయం చేస్తే పట్టణంలో మరిన్ని కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.దీంతోదొంగతనాలు కూడా అరికట్టిన వారం అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ కుమార్ ప్రైవేట్ పాఠశాల యజమాన్యం అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, సీసీ కెమెరా ఏర్పాటు దారులు గౌస్, హాఫిజ్ లు పాల్గొన్నారు .



# ఆశీర్వదించండి

**16 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శ్రీను**

**వాస్తవం : అందోల్**



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వాడు అభివృద్ధికి పాటు పడతానని ఆ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. వార్డులో ఇదివరకే వేసవిలో నీటి ఎద్దడి నివారించేందుకు కాలనీ ప్రజల కోరిక మేరకు బోర్లు వేయించామని గెలిచిన తర్వాత వార్డులో సమస్యలను తెలుసుకొని వాటిని సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇంకా వార్డులో పేరుకుపోయిన సమస్యలు చాలా ఉన్నాయని వాటన్నిటిని పరిష్కరిస్తారని ఆయన తెలియపరిచారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజన నాణ్యతపై క్షేత్రస్థాయి పరిశీలన**

**కామన్ డైట్ మెనూ తప్పనిసరి నిర్లక్ష్యానికి తావులేదు**

**పిల్లల భోజనం,వసతి,చదువు విషయంలో రాజీ పడొద్దు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

గజ్వేల్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించిన అన్నం, పాలకూర పప్పు,వంకాయ,ఆలుగడ్డ,టమాటా కూరలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, భోజన నాణ్యత మరింత మెరుగ్గా ఉండాలని సూచించారు. పిల్లలకు భోజనం నెయ్యితో వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు.స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ సరుకులు అందిన వెంటనే నమోదు చేయాలని, ఒకేసారి రాస్తామని నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ సరిపడేలా రుచికరంగా ఆహారం వండాలని సూచించారు. మరల భోజనం తీసుకునే విద్యార్థుల వద్దకు వెళ్లి అన్నం, కూరలు వడ్డించాలని వంట సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించిన జిల్లా కలెక్టర్, ఆహారాన్ని బాగా నమిలి తినాలని, భోజనం సమయంలో మాట్లాడకూడదని, ఒక్క మెతుకు కూడా వృథా చేయరాదని సూచించారు. సరిపడా ఆహారం తీసుకుంటేనే శారీరకంగా దృఢంగా ఉంటారని,చదువుతో పాటు రోజూ ఆటలు ఆడాలని విద్యార్థులకు తెలిపారు.పిల్లల భోజనం,వసతి,చదువు విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని విద్యాలయ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు.





# ప్రణాళికతో మహా శివరాత్రికి వసతులు కల్పించాలి



## జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి జాతర కు పకడ్బందీ ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో నిర్వహించే మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా,జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బిగితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి జాతరకు అన్ని మౌలిక వసతులను కల్పించాలని ఆదేశించారు.వేములవాడ మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు.ఈ సమావేశంలో ఆలయ ఈఓ ఎల్ రమాదేవి,ఆర్ డి ఓలు రాధా బాయి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# ప్రజాసంఘాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నాగమల్లయ్య

## పుస్తకాల నర్సింగ్ రావు

వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ మండలంలో ప్రజాసంఘాల ఏర్పాటులో జినుకుంట్ల నాగమల్లయ్య కీలక పాత్ర పోషించారని సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. సోమవారం సిపిఐ రాజేంద్రనగర్ మండల మాజీ కార్యదర్శి జినుకుంట్ల నాగమల్లయ్య గౌడ్ ఏడవ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. రాజేంద్రనగర్ లోని సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ లో మండల కార్యదర్శి కన్యగారి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ...రాజేంద్రనగర్‌లో పార్టీ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ నిర్మాణానికి నాగమల్లయ్య ఎంతో కృషి చేశారన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఎప్పుడు ముందుండేవారన్నారు.రాజేంద్రనగర్ మండల పరిధిలో ప్రజా సంఘాల




ఏర్పాటులో, పార్టీ పటిష్టతలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.ఏ.రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే. ఆనంద్‌గౌడ్,జె. విజయ ఆనంద్ గౌడ్,జి. సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు సదానంద గౌడ్, రామచంద్రయ్య, కృష్ణ,వాణి,నాగార్జున,పుష్ప,శాంతమ్మ,సుజాత,ఊర్మిళ,బుజ్జి,సిద్దిక్,సుధాకర్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన

# మిద్దె మల్లారెడ్డి




వాస్తవం : శేర్లింగంపల్లి

సోమవారం ప్రజావాణిలో మదీనాగూడ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డులోనూతనంగా సి సి రోడ్డు వేశారు. అందులో అక్కడక్కడ ప్యాచులు విడిచిపెట్టినారు దాని వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఎంతైనా ఉంది అని ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ రెడ్డికి తెలిపారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కి సంబంధించిన అధికారులకు తెలియపరిచి తొందరగా పని పూర్తి చేస్తామని తెలియ పరిచినారు. ఇట్టి విషయం పైన తొందరగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తానని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.

# నూతన మస్జీద్ ప్రారంభం

దుబ్బాక : వాస్తవం



దాతల సహాయంతో నూతనంగా నిర్మించిన మజీద్ తిమ్మాపూర్‌లో అట్ట హాసంగా ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో సుమారు కోటి రూపాయలతో దాతల సహకారంతో నూతన మసీదును హైదరాబాద్ వారు సోమవారంప్రారంభిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తిమ్మాపూర్‌లో పాత మజీద్ శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో దాతలు సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించినట్లుతెలిపారు.హిందూ-ముస్లింఒకటే నని సహకరించినగ్రామస్తులకు కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు మస్జీద్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయండి

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

వాస్తవం : భూపాలపల్లి



సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.సోమవారం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ కాళేశ్వరంలో గత సంవత్సరం సరస్వతి పుష్కరాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం మే 21 నుండి నిర్వహించబోయే సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 30.60 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లక్షలాది భక్తులు అంత్య పుష్కరాలలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు విద్యుత్ సరఫరా, దేవస్థానం ప్రాంగణంలో భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సరస్వతి ఆది పుష్కరాలలో చేపట్టిన శాశ్వత ప్రాతిపదిక పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రసాదం కౌంటర్, రైలింగ్,సరస్వతి విగ్రహం వద్ద పెయింట్ వర్క్స్ గ్రానైట్ పరచడం,అర్చ్ ల నిర్మాణం, విద్యుత్ పనులు, పెయింట్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.లైన్ డిపార్ట్ మెంట్లతో సమావేశం నిర్వహించి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏర్పాట్లు కావాలసిన శాఖ పరమైన మంజూరులను వెంట వెంట నే పూర్తి చేసి టెండర్ లను పిలవాలని పనులు మొదలుపెట్టి నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని ఆమె తెలిపారు. 8వ తేదీ వరకు అంచనా ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, దేవాదాయ, వైద్య, ఆర్ అండ్ బి, విద్యుత్తు, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మద్యం మత్తు-బతుకును చేస్తుంది చిత్తు

**మందమర్రి,రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులకు,రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఆఫీస్ అవరణలో..మందమర్రి సీఐ..రమేష్ రామ కృష్ణాపూర్ ఎస్సై..శ్రీధర్ అదే విధంగా..మందమర్రిఎస్సై ..నరేష్ లు కలిసి పాత నేరస్తులకు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెల్లంపల్లి ఏసీపీ..రవి కుమార్ హాజరైనారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ..రవి కుమార్ పాత నేరస్తులను,రౌడీ షీటర్లను ఉద్దేశించిమాట్లాడుతూ..మందమర్రి మండలంలోని మందమర్రి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కొందరు వ్యక్తులు విచక్షణ జ్ఞానశీ కోల్పొయి, క్షణికావేశంలో..మద్యం మత్తులో నేరాలకు పాల్పడటం వలన వారిపై పోలీస్ కేసులు నమోదు అయినవనీ,అందువలన పలువురు జైళ్ళపాలు అయ్యి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారనీ అన్నారు.అదే విధంగా..సమాజంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛ-సమానత్వంతో, శాంతియుతంగా బ్రతకడానికి రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిశీదనీ, అదే విధంగా సమాజశీ పట్ల మంచిగా ప్రవర్తనతో ఉండేలా ప్రతి ఒక్కరికి హక్కులతో పాటుగా బాధ్యతలు కూడ పొందుపరిచిందనీ తెలియజేశారు.అందువలన మంద మర్రి మండలంలో ఉన్న రౌడీ షీటర్లు, పాత నేరస్తులు మీ యొక్క నేరప్రవృత్తిని పూర్తిగా వదిలేసి, సమాజంలో అందరితో కలిసిమెలిసి జీవించాలని, నేరాలకు పాల్పడాలనే ఆలోచనలు మానేసి, కష్టపడి గౌరప్రదమైన పనులు చేసుకుంటూ.. మంచి నడవడికతో బ్రతకాలని, తద్వారా మీకు,మీ కుటుంబాలకు సమాజంలో మంచి గుర్తింపుతో పాటు.. విలువ పెరుగుతుందని అన్నారు.ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలకు, ఆందోళనలకు గానీ పాల్పడితే ..అలాంటి వారిని గుర్తించి ఎన్నికల నియామవళీ ప్రకారం పోలీసులు చట్టపరమైన కేసులు నమోదు చేస్తూ.. జైళ్లకు పంపడం తథ్యం అన్నారు.ఎవరైనా..వ్యక్తులు, పౌరుల హక్కులకు, స్వేచ్ఛకు, సమాజశీ లో శాంతి-భద్రతలకు విఘాతం కలిగిస్తే ..అలాంటి వారి పై చట్టపరశీగా కఠినమైన చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, నేరప్రవృత్తిని మానుకోవాలని, లేకపోతే కేసులు నమోదు చేసి జైళ్ళకు పంపుతామనీ ఏసీపీ.. హెచ్చరించారు.ఆ తరువాత మందమర్రి సీఐ.. రమేష్ మాట్లాడుతూ.. మందమర్రి మండల పరిధిలో గల ప్రతి రౌడీ షీటర్,పాత నేరస్తులు నేరప్రవృత్తిని వెంటనే మానెయ్యాలని మంచిగా బ్రతకాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.. ఏసీపీ.. రవి కుమార్‌తో పాటుగా మందవర్రి సీఐ..రమేష్ ఎస్సైలు..శ్రీధర్..నరేష్ అదేవిధంగా సుమారు (30) మంది రౌడీ షీటర్లు, పాతనేరస్తులు ఉన్నారు.





# అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి**

**దుబ్బాక : వాస్తవం**

భారతీయ జనతా పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా నాయకులు బాసంగారి వెంకట్ అన్నారు. సోమవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన 19వ వార్డు అభ్యర్థి కారంపూరి భవాని-ఉదయకర్‌ను, కమల ం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని వారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో లేదన్నారు. ఒకవేళ టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మన ఓటు అభివృద్ధికి నోచుకోకుండా పోతుందని అన్నారు. 19వ వార్డు బిజెపి అభ్యర్థి భవాని విద్యావంతురాలని, విద్యావంతురాలుకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పట్ల మంచి అవగాహన ఉండి వార్డుని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ముందుకు వెళుతుందన్నారు. వార్డు ప్రజలు ఓటుకు నోటు తమ్ముడు పోకుండా మద్యానికి బానిస కాకుండా మంచి నాయకురాల్ని గెలిపించుకున్నట్లయితే 19 వ వార్డు అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు. గత ఎన్నికల్లో దుబ్బాక మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 19 వ వార్డు ఒక్కటి మాత్రమే బిజెపి గెలిచిందని, కానీ నేడు దుబ్బాక మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషిచేసే గొప్ప వ్యక్తి విద్యావంతురాలు కారంపురి భవాని అని వారన్నారు. వార్డు ప్రజలు ఒకసారి ఆలోచించి విద్యావంతురాలు అయిన బిజెపి అభ్యర్థి కారంపూరి భవాని ,కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి దూలం వెంకట్ గౌడ్ , బిజెపి నాయకులు మల్లు గారి రమణారెడ్డి, గవ్వల రమేష్, కారంపూడి బాలరాజ్, పగడాల నరేందర్, అంబటి శివ ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యకు పరిష్కారం

**నిధులు మంజూరు**



**జైపూర్ : వాస్తవం**

జైపూర్ మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి గ్రామం 7వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. కరెంటు స్తంభాలు, విద్యుత్ తీగలు లేని కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ జాడి లక్ష్మి,వెంకటేష్ ఉపసర్పంచ్ మల్హారి రాజ్‌కుమార్‌తో పాటు వార్డు సభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్ కింద 10 విద్యుత్ స్తంభాలు మరియు కరెంటు లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఈ పనులు పూర్తయితే 7వ వార్డు ప్రజలకు విద్యుత్ సమస్య పూర్తిగాపరిష్కారమవుతుందని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.గ్రామ ప్రజల సమస్యను సత్వరమే పరిష్కరించినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోచేరికలు

**బిజెపికి షాక్**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన రామతీర్థం హరీష్-కృష్ణవేణి**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వాస్తవం : వేములవాడ**

కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు కొనసాగుతున్నాయి. బిజెపి పార్టీ నుంచి వదిలి కాంగ్రెస్ పార్టీ లోకి చెరడంతో షాక్ కు గురైంది.వేములవాడ మున్సిపల్ 12 వార్డుకు చెందిన రామతీర్థం హరీష్-కృష్ణవేణి రాష్ట్ర ప్రభుత్వం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని సూచించారు.గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు.వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,మున్సిపల్ అభ్యర్థులు పాల్గొన్నారు.




# పార్టీ టికెట్ల వేటలో పోటీ పడుతున్న అభ్యర్థులు

వాస్తవం : రామగుండం రూరల్

రాష్ట్రవ్యాప్తంగా నగర పురపాలక ఎన్నికల నగారా మోగిందే తక్షణం రామ గుండం కార్పొరేషన్ పరిధిలో పోటీ అభ్యర్థుల జోరు" అంత ఇంత కాదయా కొండంత ఉందయ్యా" అనే రీతిలో కొనసాగుతోంది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ,స్వతంత్ర అభ్యర్థులు తమ బలాబలాలను రిజర్వేషన్లు ఖరారు అయినప్పుడు నుండి చూపెట్టడం మొదలుపెట్టారు. అప్పుడే ఓటర్లకు గాలాలు వేయడం, కుల సంఘాల నాయకులతో మంతనాలు జరపడం గ్రూపు మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవడం ఒక విద్యాసంస్థకు చెందిన టీచర్లు కొందరు వారికి అనుకూలంగా ఉండే ఓటర్లతో మంతనాలు జరపడం రహస్యంగా డబ్బులు పంచడం అనేది నిర్భయంగా స్వేచ్ఛగా జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించే అభ్యర్థులకు ఈరోజు మూడు గంటల వరకు పార్టీ టికెట్ వస్తుందా రాదా అనేది తేటతెల్లమైపోతుంది. రాకుంటే చలో సింహం గుర్తు అంటూ కొందరు స్వతంత్రంగా పోటీ చేస్తామని మరికొందరు ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ కూడా అదే తంతులో ఉంది. బిజెపి మాత్రం బి ఫామ్ టికెట్లను ముందే పొంది వారు కూడా ప్రచారాలను నేటి నుండి షురూ చేస్తున్నారు. రామగుండం కార్పొరేషన్ ఏర్పడిన మొదటి ఎన్నికల్లోనే కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులకు పూర్తి బలం రాకపోవడం మెజార్టీ రాకపోవడం స్వతంత్ర అభ్యర్థుల ఎక్కువమంది గెలవడంతో స్వతంత్రంగా గెలి చిన కొంకటి లక్ష్మీనారాయణ అధికారంలో ఉండే బిఆ ర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకొని మేయర్ కావడం ఒక ప్ర త్యేకతను సంతరించుకుంది అది చివరికి ఆనాటి శాస నసభ్యులు సోమారపు సత్యనారాయణకు మేయర్ కు మధ్య విభేదాలు రావడంతో ఒక సంవత్సరం ముందు గానే అవిశ్వాసం పెట్టి జాలి రాజమణి మేయర్గా నియ మించింది. అందరికీ తెలిసిన విషయమే ఈసారి కూడా స్వతంత్ర అభ్యర్థుల జోరే ఎక్కువగా కానవస్తుంది. ఎం దుకంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సత్తా ఉన్న అభ్యర్థులకే టికెట్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నరు సర్వేలు చేయిస్తున్నా రు. కాగా ప్రతి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు ముగ్గురు టికెట్ కొరకు పోటీ పడడం అందులో ఎవరి కో ఒకరికి రావడం మిగతా ఇద్దరు సింహం గుర్తుకు ప్రయత్నం చేసుకోవడం మనసులో మాటలు జరుగుతున్నాయి. అయితే సింహం గుర్తునే ఎందుకు ఎన్నుకుంటున్నారు అంటే ఈ రామగుండం నియోజకవర్గం ఒక ప్రత్యేకత ఉంది గతంలో కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యేగా ఈ సింహం గుర్తుపైన గెలిచారని గతంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో సింహం గుర్తు అభ్యర్థులే ఎక్కువగా కార్పొరేటర్లుగా గెలిచారని ఈసారి కూడా అదే తంతులో కొనసాగుతుందని భావించి చాలామంది అభ్యర్థులు సింహం గుర్తువైపు ఒక కన్నేసి పెట్టుకున్నారు. ఇది ఈనాడు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో రసవత్తరంగా జరుగుతున్న రాజకీయ ఎన్నికల వేడి ఇకఇక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్సింగ్ 60 డివిజన్లో పార్టీ టికెట్ ఇచ్చే అభ్యర్థుల విషయంలో తలమునకలవుతున్నారు. చాలా మంది పార్టీ అధిష్టాన వర్గం నుండి పైరవీలు తెచ్చుకుం టున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్న తరు ణంలో జిల్లా మంత్రి అలాగే సీనియర్ మంత్రి అలాగే ఎమ్మెల్యే కలిసి పార్టీ టికెట్ల విషయంలో ఒక రోజంతా పార్టీ కార్యంలో కూర్చొని సమావేశాలు నిర్వహించుకున్నారు. అయినా ఎటు తేలలేకపోయింది. ఇది కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తీరు చాలావరకు పోటీపడుతు న్న అభ్యర్థులు మాత్రం పోటీ నుంచి విరమించుకునేది లేదు. పార్టీ టికెట్ వచ్చినవారికి మద్దతు ఇచ్చేది లేదు అని కరాకండిగా మాట్లాడుకుంటున్నారు. ఇది ప్రజల్లో తలలో నాలుకల కొనసాగుతుంది. టిఆర్ఎస్ పార్టీది కూడా అదే రకంగా కొనసాగుతుంది. మరి ఇప్పటివరకు టికెట్ వచ్చిన రాకున్నా 60 డివిజన్లో ఉండే పోటీ పడే అభ్యర్థులు బ్యాండ్ మేళాలతో వాడ వాడన తిరుగుతూ జెండాలు పట్టుకొని తలలకు క్యాపులు పెట్టుకొని ఆ పార్టీకి సంబంధించినవి ప్రచారం జోరుగా కొనసాగిస్తు న్నారు ఇప్పటివరకు జరుగుతున్న ప్రచార సరిలు ఒకరకంగా ఉంటే పార్టీ టికెట్లు వచ్చిన తర్వాత జరిగే ప్రచార సరళి మాత్రం ఎవరు ఊహించని విధంగా ఉండేలాగా కొనసాగనుంది ఇందులో ఎవరికి వారే పోటీపడి ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాలు చేసుకునే సరళి కనిపెడుతుంది.ఏదిఏమైనా అత్యధిక మంది కార్మికులతో కూడుకొని ఉన్న ఈ కార్మిక క్షేత్రంలో కార్మికులు వారి కుటుంబాల సభ్యులు ప్రైవేటు పనిచేసుకునే కార్మికులు కూడా వారి కుటుంబాలు కూడా ఓట్లు వేయడంలో ముందుకు రానున్నారు. ఈ తరుణంలో ప్రతి ఏరియాలో మాకు ఏమి ఇస్తారు..? మీకు ఓటు వేస్తే అని డైరెక్ట్ గా అడుగుతున్న సంఘటనలు వినిపిస్తున్నాయి..!" టికె ట్ల వేట ముగిసి ప్రచార సరళి నేటి నుండి పూర్తిస్థాయి లోకి వచ్చిన తరువాత ఈ రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లో ప్రసార జోరు ఎవరికి అంత పట్టకుండా ఉండేలా ఉందని పరిశీలకులు, రాజకీయ పరిశీలకులు, మేధావులు భావిస్తున్నారు. మరి ఎలా ఉంటుందో వేచి చూద్దాం.



# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుపై నిర్ణయం

**జాతీయ మాల మహానాడు**

**రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గం రాక**

**జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి**

చర్ల : వాస్తవం

మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద త్వరలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళితరత్న, మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తోటమల్ల రమణమూర్తి,ఏడెల్లి గణపతి మాట్లాడుతూ మండల మాల మహానాడు ప్రముఖ సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు నరసింహారావు( రిటైర్డ్ ఉపాధ్యాయులు), కొంగూరు రమణారావు, దొడ్డ ప్రభుదాస్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు సలహాలు సూచనలతో మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, దీనికిగాను విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పలు జిల్లాల నాయకులు, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మాలమహానాడు నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డివిజన్ నాయకులు నిట్ట అబ్బులు , రూంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ ,ఇప్పా ప్రభుదాసు , చీదరగడ్డ రవి , కొంగూరు శ్యామసుందర్ , జెట్టి వెంకటేశ్వర్లు , తోకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి దహనం

13 మందిపై కేసు నమోదు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపురం గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి అవమానపరిచి దహనం చేసిన ఘటనలో 13మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనతో గొల్ల--కురుమ--యాదవుల మనోభావాలు దెబ్బతిన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అవమానించారని ఏఎంసీ డైరెక్టర్, ఎల్లారెడ్డిపేట--వీర్నపల్లి మండలాల గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు మెండే శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘానికి చెందిన ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకుబీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి,గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ శివరాం రెడ్డి,ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి,ముదుసు దేవా రెడ్డి,ల్యాగల సతీష్ రెడ్డి,బొమ్మనవేని సత్యం ,ఇర్ఫాన్, అశ్వక్,బుర్రవేణి నాగరాజు,శ్రీధర్ ముత్యాల, చంద్రారెడ్డి,నీరటి రాజు,ముదుసు రజినీకాంత్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# నిత్యం సాధన చేయాలి.. విజయం సాధించాలి

టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి

రైటింగ్ ప్రాక్టీస్ చేయాలి

జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం: సిరిసిల్ల





పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై నిత్యం సాధన చేయాలని.ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. మూడు విషయాల పై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని,దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటలపాటు చేయాలని సూచించారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## అక్కపల్లిలో రసాభాసగా మారిన గ్రామసభ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించగా,సభ రసాభాసగా మారింది.గ్రామసభలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.గ్రామంలో బెల్టు షాపులపై పూర్తిగా నిషేధం విధించాలని, అలాగే గ్రామం నుండి బయటకు ఇసుక లేదా మట్టి తీసుకుపోవద్దని గ్రామసభలో తీర్మానం చేశారు. అక్కపల్లి గ్రామం నుండి ఇతర గ్రామాలకు ఇసుక తరలిస్తున్నట్లు ఎవరు అయినా చూసి సమాచారం ఇస్తే వారికి రూ.5,000 పారితోషికం ఇవ్వాలని నిర్ణయించారు.ఇసుక తీసుకెళ్తూ పట్టుబడిన వారికి రూ.50,000 జరిమానా విధిస్తామని గ్రామసభలో వెల్లడించారు.ఈ గ్రామసభలో సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు,ఉప సర్పంచ్ మందాటి బాబు, పాలకవర్గ సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి పవిత్రతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుస్తకాలు మనకు నేస్తాలు

విద్యాధికారి బి శ్రీనివాస్



జైపూర్ : వాస్తవం

పుస్తకాలు మనకు నిజమైన నేస్తాలని,విజ్ఞాన వికాసానికి అవి కీలకమని మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందారంలో ఏర్పాటు చేసిన బాలచెలిమి గ్రంథాలయాన్ని సోమవారం ఆయన విద్యార్థులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనానికి అలవాటు పడితే జ్ఞానంతో పాటు వివేకం పెరుగుతుందని చెప్పారు. తన విద్యార్థి జీవితంలో సాహిత్య పుస్తకాలు చదవడం వల్ల భాషపై పట్టును సాధించగలిగానని,అదే తన ప్రగతికి దోహదపడిందని తెలిపారు.ఆధునిక సాంకేతిక సమాజాన్ని అర్థం చేసుకోవడంలో పుస్తకాలు దోహదపడతాయని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆశయాలను సాధించవచ్చున్నారు. పాఠశాలకు పుస్తకాలను అందించిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. విజయలక్ష్మి, గోపగాని రవీందర్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు.